# కందిలి

www.kandilinews.com

న్యూస్.. దారిచూపే దీప శిఖ

మంగళవారం | 10.02.2026 సంపుటి: 01 | సంచిక: 189 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800




మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి

- సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి 26వార్డులకు కలిపి మొత్తం రూ.208కోట్ల నిధులు తీసుకొస్తాను
- పట్టణంలో 2013లో ఇళ్ల స్థలాల పట్టాలిచ్చిన 5,500మందితో పాటు కిరాయి ఇళ్లలో ఉండే వాళ్లకూ ఇంటి స్థలాలు ఇప్పిస్తాను
- రూ.150కోట్లు ఖర్చు చేసి రెండేళ్లలో సదాశివపేట మున్సిపాలిటీకి మంజీరా నీళ్లు అందిస్తాను
- మిషన్ భగీరథ పథకంతో సంబంధం లేకుండానే ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చే పనులు పూర్తి చేయిస్తాను
- పట్ణణం మధ్యలో అందరికీ అందుబాటులో ఉండేలా పాత ప్రభుత్వాసుపత్రి వద్ద కొత్త భవనం నిర్మిస్తాను
- సిద్దాపూర్ లో ప్రస్తుతం ఉన్న ఆస్పత్రిని అలాగే కొనసాగిస్తాం
- మహిళల కోరిక మేరకు సదాశివపేట పట్టణంలో పిల్లలు, యువత కోసం స్విమ్మింగ్ పూల్, స్టేడియం కట్టిస్తాం
- తట్టుకోలేని కష్టంలో వున్నవాళ్లు నా ఇంటి తలుపు తట్టండి మీకు సాయం చేసి అండగా నిలబడతాను
- గాంధీ మహాత్ముడి సాక్షిగా హామీ ఇస్తున్నా.. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుంటాను
- సదాశివపేట పట్టణ ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా వివరించిన జగ్గారెడ్డి

2 లో



# సదాశివపేటలో... 26మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు రూ.8కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేసి చూపిస్తాను!

- జిల్లాలన్నీ తిరుగుతున్నా ఉమ్మడి మెదక్ జిల్లాకు మాత్రం అందుకే ప్రచారానికి రావడం లేదు
- ఎన్నికల హామీలు, ఆరు గ్యారెంటీల గురించి ఇక్కడి ప్రజలు నిలదీస్తారనే భయం ఆయనలో ఉంది
- బొగ్గును పాలతో కడిగితే తెలుపు రాదు రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా బుద్ధి మారలేదు
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం
- ఓటుకు నోటు కేసు సాక్ష్యాలు మాయం చేసేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేశారు
- మెదక్, దుబ్బాక, రామాయంపేట మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు



# నన్ను చూసి... రేవంత్ రెడ్డి భయపడుతున్నారు!

3 లో



# హరీశ్ రావు రాసుకో.. అంబేద్కర్ విగ్రహం వద్ద నిలబడి నీ సంగతి చెప్తా!

- ప్రజలు తిరగబడి బీఆర్ఎస్ ప్రచార రథాలపై చెప్పులు విసిరారు!
- హరీశ్ రావు భయపడిపోయి మల్లన్నసాగర్ నిర్వాసిత కాలనీలకు వెళ్లలేదు
- నాలుగు రోజులయితే ఆయనను సిద్దిపేట నుంచి తరిమికొట్టడం ఖాయం
- గతంలో ఆయనకు వచ్చిన లక్ష మెజారిటీని ఎంపీ ఎన్నికల్లో రెండు వేలకు తెచ్చిన
- గజ్వేల్, దుబ్బాక, తుప్రాన్ మున్సిపాలిటీల్లో ఎంపీ రఘునందన్ రావు ఎన్నికల ప్రచారం

4 లో



# సదాశివపేటలో... 26మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు రూ.8కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేసి చూపిస్తాను!



- సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి 26వార్డులకు కలిపి మొత్తం రూ.208కోట్ల నిధులు తీసుకొస్తాను
- పట్టణంలో 2013లో ఇళ్ల స్థలాల పట్టాలిచ్చిన 5,500మందితో పాటు కిరాయి ఇళ్లలో ఉండే వాళ్లకూ ఇంటి స్థలాలు ఇప్పిస్తాను
- రూ.150కోట్లు ఖర్చు చేసి రెండేళ్లలో సదాశివపేట మున్సిపాలిటీకి మంజీరా నీళ్లు అందిస్తాను
- మిషన్ భగీరథ పథకంతో సంబంధం లేకుండానే ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చే పనులు పూర్తి చేయిస్తాను
- పట్టణం మధ్యలో అందరికీ అందుబాటులో ఉండేలా పాత ప్రభుత్వాసుపత్రి వద్ద కొత్త భవనం నిర్మిస్తాను
- సిద్దాపూర్ లో ప్రస్తుతం ఉన్న ఆస్పత్రిని అలాగే కొనసాగిస్తాం
- మహిళల కోరిక మేరకు సదాశివపేట పట్టణంలో పిల్లలు, యువత కోసం స్విమ్మింగ్ పూల్, స్టేడియం కట్టిస్తాం
- తట్టుకోలేని కష్టంలో వున్నవాళ్లు నా ఇంటి తలుపు తట్టండి మీకు సాయం చేసి అండగా నిలబడతాను
- గాంధీ మహాత్ముడి సాక్షిగా హామీ ఇస్తున్నా.. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుంటాను
- సదాశివపేట పట్టణ ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా వివరించిన జగ్గారెడ్డి

**కందిలి, సంగారెడ్డి**

సదాశివపేట మున్సిపాలిటీలో గాంధీ చౌక్ వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డితో పాటు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి తదితరులతో కలిసి ప్రజలతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు, అభ్యర్థనలు విన్నారు. తాను ఎమ్మెల్యేగా వున్నా, లేకున్నా ప్రజలకు పనులు చేసి పెడతానని స్పష్టం చేశారు. తన మనసులో ఉన్న మాటలను సూటిగా ప్రజలకు వివరించారు. సదాశివపేట మున్సిపాలిటీలోని 26వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అన్ని మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.

**నేను ఇళ్ల పట్టాలిస్తే..**
**స్థానిక లీడర్ ప్రజలను బెదిరించారు!**

''2013లో నేను సదాశివపేట పట్టణంలోని నిరుపేదలకు 5,500 ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు ఇప్పించాను. కానీ ఈ ఊరి లీడర్ పోలీసులను పెట్టి ఇంటి జాగాల్లోకి రాకుండా పేదలను తరిమేశారు. పదేళ్లు కేసీఆర్ సీఎంగా, హరీష్ రావు ఆర్థిక, వైద్య, నీటి వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన అడిగితే అధికారులు ఆగమేఘాల మీద పనులు చేసి పెట్టే పరిస్థితి ఉండేది. అయినా సదాశివపేట మున్సిపాలిటీలో ఏ ఒక్క పనీ చేయలేదు. 2014 కంటే ముందు తాను చేసిన పనులే ఇప్పటికి ఉన్నాయి. 2023 ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు హరీష్‌రావు సంగారెడ్డికి రూ.27 కోట్లు పంపించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినా, గెలవకపోయినా ప్రజలకు పనులు చేసి పెడుతూనే ఉంటాన''ని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.



### తట్టుకోలేని కష్టం వస్తే.. నా తలుపు తట్టండి!

"తట్టుకోలేని కష్టం వస్తే నా ఇంటి తలుపు తట్టండి. వైద్య సహాయం, ఇతరత్రా అవసరాలు తీవ్రస్థాయిలో ఉంటే తప్పకుండా నా వద్దకు రండి. మీకు నా చేతనయినంత సహాయం చేస్తాను. ఎవరైనా కష్టాల్లో ఉంటే సహాయం చేస్తుంటాను. నా తల్లిదండ్రులు అట్లాంటి పుట్టుకను ఇచ్చారు. నేను మాటలు ఓట్ల కోసం చెప్పడం లేదు. నేను రోజూ పాలిచ్చే ఆవు లాంటివాడిని. రోజూ పాలిచ్చే ఆవు కావాలా? ఐదేళ్లకోసారి పాలిచ్చే ఆవు కావాలా? "అంటూ జగ్గారెడ్డి ప్రజలను అడిగారు. సదాశివపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా 26 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి అంటూ ఆయన సూచించారు.





# నన్ను చూసి... రేవంత్ రెడ్డి భయపడుతున్నారు!



- జిల్లాలన్నీ తిరుగుతున్నా ఉమ్మడి మెదక్ జిల్లాకు మాత్రం అందుకే ప్రచారానికి రావడం లేదు
- ఎన్నికల హామీలు, ఆరు గ్యారెంటీల గురించి ఇక్కడి ప్రజలు నిలదీస్తారనే భయం ఆయనలో ఉంది
- బొగ్గును పాలతో కడిగితే తెలుపు రాదు రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా బుద్ధి మారలేదు
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం
- ఓటుకు నోటు కేసు సాక్ష్యాలు మాయం చేసేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేశారు
- మెదక్, దుబ్బాక, రామాయంపేట మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు

**కందిలి, మెదక్**

“మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాలు తిరుగుతున్నారు. కానీ ఉమ్మడి మెదక్ జిల్లాకు రావడం లేదు. ఇక్కడ నేనున్నాను. అందుకే ఆయనకు భయం వేస్తోంది.
ఎన్నికల హామీలు, గ్యారెంటీల గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటు వైపు చూడటం లేదు. రెండున్నరేళ్లలో ఒక్క పని కూడా చేయని దద్దమ్మ సర్కారు ఇది”అంటూ మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. మెదక్, దుబ్బాక, రామాయంపేట మున్సిపాలిటీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

**బొగ్గును పాలతో కడిగితే...**
**తెలుపు అవుతుందా?**

“పొద్దున లేచినప్పటి నుంచి రేవంత్ రెడ్డి నన్ను, కేసీఆర్, కేటీఆర్ ను తిడుతుంటారు. కేటీఆర్ ఇంగ్లీష్ మాట్లడతారని తిడుతారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ను కనీసం పెద్దమనిషి అనే గౌరవం ఇవ్వకుండా తిడతారు. కేసీఆర్ ను తిడితే అవ్వాతాతల కడుపు నిండుతదా?
బొగ్గును పాలతో కడిగితే బొగ్గు నలుపు పాలకు అంటుతుంది. కానీ బొగ్గు తెల్లగా కాదు.
అలాగే రేవంత్ రెడ్డి, హార్వర్డు పోయినా, అంత రిక్షం పోయినా ఆయన మకిలి వాటికే అంటుంకుంటుంది తప్ప రేవంత్ రెడ్డి నోటి మురికి పోదు. బూతులు మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి పోలింగ్ బూత్ లో బుద్ధి చెప్పాల”ని హరీశ్ రావు ఓటర్లను కోరారు.

**ఆ ప్రమాదం వెనక..**
**రేవంత్ రెడ్డి హస్తం!**

“ఫోరెన్సిక్ ల్యాబ్ లో జరిగిన అగ్ని ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉంది. ఆయన ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ. ఆ కేసులో జైలుకు పోయే సమయం దగ్గరకు వచ్చింది. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేయించారు.
పోలీసుల సహకారంతో ఈ కుట్ర పన్నారు. హైదరాబాద్ లో పేదల బతుకులు కూల్చారు. జైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలను మాయం చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటన ప్రమాదవశాత్తు జరిగింది కాదు. రేవంత్ చేసిన పనే. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్ష పడి, జైలుకు పోక తప్పద”ని హరీశ్ రావు వివరించారు.



**బిల్లులు..**
**మీ జేబుల నుంచి ఇస్తున్నారా?**

“కాంగ్రెస్ వాళ్లను గెలిపించుకోకుంటే బిల్లులు రావని కొందరు నేతలు బెదిరిస్తున్నరట. మెదక్ మున్సిపాలిటీలో ఈ పిట్ట బెదిరింపులకు, చిల్లర బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు. బిల్లులు మీ జేబుల నుంచి ఇస్తున్నారా? మీ జాగిరా ఇది? బరాబర్ బిల్లులు వస్తాయి. కొట్లాడి సాధించుకుంటాం”అని హరీశ్ రావు స్పష్టత ఇచ్చారు.

**సేవ చేసే వారా?**
**గుండాగిరీ చేసేవాళ్లా?**

“రామాయంపేటలో గుండాగిరి చేసే వాళ్లు కావాలా? ప్రజలకు సేవ చేసే నాయకులు కావాలా? ఆలోచించుకోండి.మా కార్యకర్తలకు నేను అండగా ఉంటా. వాళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు. మర్యాదకు మర్యాద. దేనికైనా సిద్ధం. నా ఇంటికి నీ ఇల్లు ఎంత దూరమో, నీ ఇంటికి నా ఇల్లు అంతే దూరం. గుర్తుపెట్టుకోండి”అని హరీశ్ రావు కాంగ్రెస్ నాయకులను హరీశ్ రావు హెచ్చరించారు.



# హరీశ్ రావు రాసుకో..

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిలబడి నీ సంగతి చెప్తా!

- ప్రజలు తిరగబడి బీఆర్ఎస్ ప్రచార రథాలపై చెప్పులు విసిరారు!
- హరీశ్ రావు భయపడిపోయి మల్లన్నసాగర్ నిర్వాసిత కాలనీలకు వెళ్లలేదు
- నాలుగు రోజులయితే ఆయనను సిద్దిపేట నుంచి తరిమికొట్టడం ఖాయం
- గతంలో ఆయనకు వచ్చిన లక్ష మెజారిటీని ఎంపీ ఎన్నికల్లో రెండు వేలకు తెచ్చిన
- గజ్వేల్, దుబ్బాక, తుప్రాన్ మున్సిపాలిటీల్లో ఎంపీ రఘునందన్ రావు ఎన్నికల ప్రచారం

**కందిలి, సిద్దిపేట**

"కవిత లిక్కర్ దందా, కేటీఆర్ దుబాయ్ లో వ్యాపారం, హరీశ్ రావు మెదక్ జిల్లాలో భూముల దందా చేస్తున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. బీఆర్ఎస్ ఇప్పుడు చ్చిన పార్టీ. మళ్లోసారి దుబ్బాక ప్రజలు హరీశ్ రావుకు బుద్ధి చెబుతారు. నాలుగు రోజులు అయ్యాక సిద్దిపేట వస్తున్న హరీశ్ రావు. సిద్ధంగా ఉండు. అంబేద్కర్ విగ్రహం దగ్గర నిలబడి నీ ఓటమి మొదలు పెడతాను. దుబ్బాక మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. నీ తోటపల్లికి నిన్ను ఎల్లగొట్టకపోతే చూడు. నీకొచ్చిన లక్ష మెజారిటీ రెండు వేలకు తెచ్చిన" అంటూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**ప్రజలు తిరగబడితే...**
**భయపడి అక్కడకు పోలేదు!**

"మల్లన్నసాగర్ నిర్వాసితులు తిరగబడ్డారు. కేసీఆర్, హరీశ్ రావు ఫొటోలున్న ప్రచార రథాలను వెనక్కి పంపారు. చెప్పులు విసిరారు. ఆ విషయాలను చూసి హరీశ్ రావు భయపడ్డారు. అందుకే ఆయన ప్రచారానికి అక్కడకు వెళ్లలేదు. మెదక్ జిల్లాలో హరీశ్ రావు భూముల దందా చేస్తున్నారు. ఆయన ఓటమిని నేను మొదలుపెడతా"నంటూ ఎంపీ రఘునందన్ రావు వివరించారు.

**ఎదురు లేదని విర్రవీగితే...**
**దుబ్బాకలో మెడలు వంచిన!**

"సిద్దిపేట మనిషి దుబ్బాక వచ్చి నన్ను తిడుతున్నారు. వాళ్లు వేసిన రోడ్లు పీఎం గ్రామీణ సడక్ యోజన నిధులు. కానీ ఆ విషయం చెప్పరు.



దుబ్బాక ఎమ్మెల్యే ఒక్క రూపాయి తెచ్చినట్టు రుజువు చేసినా నేను రాజీనామా చేస్తాను. దుబ్బాక బస్టాండ్, ఆసుపత్రి నేను ఎమ్మెల్యే గెలవక ముందు సిద్దిపేట, గజ్వేల్ పట్టణాల్లో ఉన్నట్లు ఎందుకు కట్టలేదు? దుబ్బాక ప్రజలను సిద్దిపేట ఎమ్మెల్యే తిడితే పడుదామా? రామలింగారెడ్డిని వెంట తిప్పుకుని మోసం చేసింది హరీశ్ రావు. ఎదురు లేదని విర్రవీగితే ఇదే దుబ్బాకలో మీ మెడలు వంచిన" అంటూ రఘునందన్ రావు ఘాటుగా స్పందించారు.



# బీజేపీ అభ్యర్థులను.. ఓట్లేసి దీవించండి!

- ఇస్నాపూర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరేద్దాం
- ఎన్నికల ప్రచారంలో పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి

**కందిలి, పటాన్ చెరు**

"కొత్తగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీలో తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించండి. ఇస్నాపూర్ మున్సిపాలిటీపై కాషాయ ఎగరేద్దాం"అంటూ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి ప్రచారం నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఇంటింటికీ తిరుగుతూ, ఓటర్లను



అభ్యర్థించారు. ఈసారి కమలం గుర్తుకు ఓటేయాలని విన్నవించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇన్చార్జి రాజేందర్ రెడ్డితో పాటు రాఘవేందర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# జనసంద్రమైన.. చిట్కుల్!

- మీ ఇంటి బిడ్డగా మీ అభివృద్ధి నా బాధ్యత
- మీ అభిమానం చూస్తే కాంగ్రెస్ గెలుపు ఖాయమైనట్లే
- చిట్కుల్ లో అభ్యర్థులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా నీలం మధు ముదిరాజ్
- జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం..

**కందిలి, పటాన్ చెరు**

"మీ ఇంటి బిడ్డను నేను. నన్ను నమ్మి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి. ఈ మున్సిపాలిటీ అభివృద్ధికి నాదీ బాధ్యత. మీ అభిమానం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమన్నట్లే అనిపిస్తోంద"ని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లోని పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నీలం కవిత, సంగన్నగారి జ్యోతి, సుంకరి రవీందర్ లకు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

**మీ ప్రేమాభిమానాలను.. మరిచిపోలేను!**

"ప్రతి ఎన్నికల్లో నాకు మీరు అండగా నిలబడుతున్నారు. చిట్కుల్ వాసుల ప్రేమను, అభిమానాన్ని మరిచిపోలేను. మీ ఇంటి బిడ్డగా నన్ను ఆదరిస్తున్న చిట్కుల్ కుటుంబ సభ్యులు నా మాటను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి. మీ సంక్షేమం, అభివృద్ధి బాధ్యత నేను చూసుకుంటాను. మీ నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని అనిపిస్తోంద"ని నీలం మధు ముదిరాజ్ ఉద్వేగానికి గురయ్యారు.

**మున్సిపాలిటీల అభివృద్ధికి.. ప్రత్యేక నిధులు!**

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలు, ప్రతి వాడకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని 15 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో మన ప్రాంతాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం. జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే అధికార పార్టీ గెలిస్తేనే సాధ్యమవుతుంది. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి" అంటూ ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**భారీగా తరలొచ్చి... మద్దతు తెలిపిన మహిళలు!**

ఈ ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. చిట్కుల్ జనసంద్రమైంది. వారిని చూసి, స్థానికులు తనపై చూపుతున్న ప్రేమాభినాల వెల్లువకు నీలం మధు ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల అభివృద్ధి బాధ్యత తనదంటూ ప్రకటించారు.







## అభిమాన పూల వర్షం!

కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సోమవారం గుమ్మడిదల మున్సిపాలిటీలోని అన్నారంలో ప్రచారం చేశారు. 4,5,6,7,8 వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నిర్మల, యాదగిరి, మమత, భానుచందర్, శ్రీదేవిలకు మద్దతుగా హస్తం గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఒక అభిమాని ఆయనను ఇలా పూలవర్షంలో ముంచెత్తారు. కందిలి, పటాన్ చెరు




## బైక్ పై.. జగ్గారెడ్డి జాలీ రైడ్!

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం సంగారెడ్డి పట్టణంలో బైక్ మీద ప్రయాణించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిరణ్ గౌడ్ బైక్ నడుపుతుండగా.. ఆయన వెనకాల కూర్చున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండు నుంచి పాత బస్టాండు మీదుగా నాల్ సాబ్ గడ్డ వరకు ప్రయాణించారు. దారిలో చాలా మంది.. జగ్గన్నా అంటూ ఆయనను పలకరించారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

కందిలి, సంగారెడ్డి

## హస్తం గుర్తుకు ఓటేయండి అభివృద్ధి చేసే బాధ్యత మాది!

టీజీఐఐసీ ఛైర్ పర్సన్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. హస్తం గుర్తుపై మీరు ఓటేయండి... అభివృద్ధి బాధ్యత మేం తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే, ఒక్కో వార్డుకు రూ.8కోట్ల నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో ఉన్న పేదలకు 80గజాల ఇంటిస్థలం ఇప్పిస్తామన్నారు.

కందిలి, సంగారెడ్డి





## హస్తం కాదు... ఇదిగో ఇదీ మన కారు గుర్తు!

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డి సోమవారం జిన్నారం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధాలు చెప్పే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం కావాలంటే కారు గుర్తుపై ఓటేయాలన్నారు. అయిదు మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరాలన్నారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడికి నమూనా పోస్టల్ బ్యాలెట్ చూపిస్తూ... ఇదిగో ఇక్కడ ఉంది కారు గుర్తు అంటూ చెబుతున్నారు. కందిలి, పటాన్ చెరు



### ఒకే ఒక్క అవకాశమివ్వండి..

## కమలం గుర్తుకు ఓటేయండి!

సంగారెడ్డి మున్సిపాలిటీలోని 16వ వార్డు నుంచి రవిశంకర్ పోటీలో ఉన్నారు. బీజేపీ అభ్యర్థిగా ఆయన బరిలో నిలిచారు. ప్రచార గడువు ముగిసే వరకు వార్డులో ఇంటింటికీ తిరిగారు. తనకు ఈసారి ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. కమలం గుర్తుపై ఓటేయాలని అభ్యర్థించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం దక్కేలా పరిపాలన సాగిస్తుందన్నారు. అదే స్ఫూర్తితో ఇక్కడా తాను వార్డు అభివృద్ధికి పాటుపడతానన్నారు.

కందిలి, సంగారెడ్డి

Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com